# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 353 పేజీలు - 6 మంగళవారం 12 నవంబర్ 2024

## దంతాలపల్లి పాఠశాలకు రూపాయలు లక్ష రూపాయలు ఆర్థిక సాయం

**• అందచేసిన కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్**







**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్11:** దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం వాష్ రూమ్,నల్లాలు,లైట్స్,ఫ్యాన్లు మొదలైన మౌలిక సదుపాయాలను కల్పించుటకు కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ రు.ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని భవిష్యత్తులో మీరు కూడా సాయం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు కొనసాగిస్తాం

**• మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది • ఎమ్మెల్యే హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),నవంబర్11:** విద్యా వ్యవస్థను బలోపేతం చేసి,మత సామ్రస్యత కోసం పోరాడిన గొప్ప మహనీయుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయాలు కొనసాగిదమని ఎమ్మెల్యే హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ సాంఘిక సంక్షేమ పాఠశాలలో,స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ కేంద్రమంత్రి,భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని,మహనీయునికి ఘనంగా పుష్పాంజలి ఘటంచి,జాతీయ విద్య, మైనారిటీల సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ.....భారత స్వాతంత్రం కోసం,దేశ భవిష్యత్తు కోసం,త్యాగాలు చేసిన మహనీయుల జీవితాలు చిరస్మరణీయమని,విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, భావితరాలకు మార్గదర్శకుడిగా,ప్రపంచ దేశాలకు భారతదేశం దీటుగా ఉండేలా 60ఏళ్ల క్రితమే విద్యారంగాన్ని పటిష్టం చేసిన గొప్ప విజినరీ పర్సన్, జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడు మౌలానా అబ్దుల్ కలాం అని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు.మత సామ్రాస్యం కోసం దేశంలో గొప్ప వియుత్నమైన రీతిలో పోరాటం చేసిన మహనీయుడు అని,మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,మైనార్టీల ఆర్థిక ప్రమాణాలు పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం భవిష్యత్తులో అనేక సంక్షేమాలను అమలు చేయబోతుందని,మహనీయుల ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పాఠశాల సిబ్బంది,విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ- ఎమ్మార్వోకి వినతి పత్రాలను అందజేసిన విశ్వబ్రహ్మ కులస్తులు

**• కుల గణన సర్వేలో విశ్వబ్రాహ్మణ కుల నామాన్ని చేర్చాలి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) నవంబర్ 11:** తొర్రూరు పట్టణ,మండలం లోని విశ్వబ్రాహ్మణ సంగీయులు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కుల గణన సర్వేలో విశ్వబ్రాహ్మణ కుల నామాన్ని చేర్చాలని సోమవారం స్థానిక రెవిన్యూ డివిజన్ అధికారికి,తాసిల్దార్ కి వినతి పత్రాలను అందించడం జరిగింది.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంగీయులు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానపరిచే విధంగా




కులం పేరు ప్రస్తావన లేకుండా సర్వే ఫామ్ లో కేవలం వృత్తులకు సంబంధించిన కోడ్ లు కేటాయించి వర్గీకరణ చేపట్టడం శోచనీయమన్నారు.కుల ప్రాతిపదికన బిసి(బి) సీరియల్ నెం.21 లో విశ్వబ్రాహ్మణులుగా చేర్చి నటువంటి ప్రభుత్వం కులగణన సర్వేలో మాత్రం విశ్వబ్రాహ్మణ పదం తొలగించడం ఎంతవరకు సమంజసమని పేర్కొంటూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వే ఫారంలో వృత్తి నామాలను తొలగించి విశ్వబ్రాహ్మణ అనే పదాన్ని చేర్చి ఒకే కోడ్ ను కేటాయించాల్సిందిగా ప్రభుత్వాన్ని విశ్వబ్రాహ్మణ సంఘీయులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నోజువిజయకుమారాచారి, కల్లూరి నాగేంద్రాచారి, దేవరకొండ శ్రీనివాసాచారి, తంగె ళ్లపల్లి పూర్ణాచారి, సల్వోజు దేవేంద్రాచారి, కల్లూరి కుషాల్,రాగి శ్రీనివాససాచారి, దేవరకొండ కృష్ణ ప్రసాద్,తంగెళ్ల పెల్లి విష్ణు,పోలోజు రామేశ్వరాచారి,పూసాల భాస్కరాచారి,రామగిరి విక్రమ్ శర్మ,ముత్తోజు వినయకుమారశర్మ , అలుగోజు శ్రీధర్, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం ను 17 శాతం మించకుండా చూసుకోవాలి..!!

**• సమీక్ష సమావేశంలో తహసీల్దార్, కొడిచింతల రాజు..**

**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 11:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి తమ శాతం 17 మించకుండా చూసుకోవాలని తహసీల్దార్ కొడిచింతల రాజు సూచించారు.సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన మండల స్థాయిసమావేశం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమీక్ష సమావేశం వ్యవసాయ అధికారి యాశ్మీన్ తో కలసి తహసిల్దార్ కోడి చింతల రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ రాజు సూచనలు చేస్తూ, ధాన్యం కొనుగోలు విషయంలో 17% తేమ మించకుండా చూసుకొని చూసుకునే విధంగా తాలు లేకుండా చూడాలన్నారు. సన్న గింజ రకాలు దొడ్డు రకాలు వేర్వేరుగా కుప్పలుగా పోయాలని, వరి కోతల సమయంలో మిషన్ ఆర్పిఎం 18 నుండి 20 ఉండేవిధంగా పట్టాలన్నారు. వరి కొనుగోలు కేంద్రంలో రైతుకు నమోదు రైతుకు కావలసిన సామాగ్రి సమకూర్చుకోవాలని కోరారు. రైతుకు ప్రభుత్వ పరంగా క్వింటాలు 500 బోనస్ ఇస్తున్నందున వరి ధాన్యాన్ని పరిశుభ్రంగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో నాలుగు రకాల రిజిస్టర్లు గోనేసంచులు నీటి వసతులు మార్కెట్ కేంద్రాల్లో సదుపాయాలను కల్పించాలన్నారు. దొడ్డు ధాన్యం (సాధారణ) పచ్చ దారంతో కుట్టాలని, తులకు ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం ఇన్చార్జులు అందజేయాలన్నారు. వరి ధాన్యం కాంటాక్ట్ ముందు లారీలను సమకూర్చు కోవాలన్నారు. రైతులు వరి ధాన్యం కేంద్రానికి వచ్చేటప్పుడు వచ్చేముందు రైతు యొక్క పాసుబుక్కు ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానము చేసుకునే విధంగా ఉండాలని, సన్న రకం బ్యానర్ కనిపించే విధంగా బ్యానర్ పై సన్నారకం ధాన్యానికి 2320 దొర పెద్దదిగా కనిపించే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. మార్కెట్లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సజావుగా




జరిగే విధంగా మార్కెట్ ఇన్చార్జులు చూడాలన్నారు.లేనియెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకో హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్ (నెల్లికుదురు),రవి (నైనాల) చందన (ఎర్రబెల్లి గూడెం) వెంకన్న( ఐకెపి రామన్నగూడెం )కే వెంకన్న సీఈవో (పిఎసిఎస్ శ్రీరామగిరి) రాంబాబు. యాదగిరి (పిఎసిఎస్ నెల్లికుదురు )పి సుభాష్ ( ఎర్రబెల్లి గూడెం) మహేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# కోట గుళ్ళులో ఘనంగా కార్తీక సోమవార పూజలు

- స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన భూపాలపల్లి డి.ఎస్.పి దంపతులు
- జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి సునీత, శ్రీశైలం దంపతుల పూజలు
- కార్తీక దీపాలు వెలిగించిన మహిళలు
- స్వామివారికి నువ్వుల నూనెతో అలంకరణ





**తొలి అక్షరం,11 గణపురం:** కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్ నాగరాజులు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. కార్తీక సోమవారం సందర్భంగా భూపాలపల్లి డిఎస్పీ అవిరినేని సంపత్ రావు విజయ దంపతులు, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి రాజబోయిన సునీత శ్రీశైలం దంపతులు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి నందీశ్వరునికి పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలతో కలిసి దీప దానాలు చేశారు. కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో ఉదయం నుండే ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం రద్దీగా మారింది. క్యూలైన్ లో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో డి.ఎస్.పి సంపత్ రావు విజయ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఛాంబర్‌ను అభివృద్ధి చేసి జిల్లాల్లోనే ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దుతా

- రెండోసారి ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు అధ్యక్షులుగా ఎన్నికైన మచ్చ సురేష్









**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్11:** తన పదవీ కాలంలో చాంబర్ ను అభివృద్ధి చేసి జిల్లాల్లోనే ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దుతానని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ స్పష్టం చేశారు.2022వ సంవత్సరం జనవరిలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు అధ్యక్షులుగా ఎన్నికల బరిలో ఘన విజయాన్ని సొంతం చేసుకున్న మచ్చ సురేష్ తన గెలుపును ఛాంబర్ అభివృద్ధి వైపు మలుపు తిప్పారు.ఎంతో ప్రతిష్టాత్మకమైన చాంబర్ ఆఫ్ కామర్స్ కు తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న వర్తక,వాణిజ్య వ్యాపారస్తులకు అందరికీ ఆయన తన కృతజ్ఞతలు తెలిపారు.చాంబర్ ఆఫ్ కామర్స్ కు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.పట్టణంలో ఉండే వ్యాపారస్తులు అంతా ఒకరికి ఒకరు స్నేహ భావంతో మెలిగేవారేనని అలాంటి స్నేహితులతో ప్రయాణం చేయడానికి తనకు చాంబర్ ఆఫ్ కామర్స్ వేదికవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.రెండోసారి చాంబర్ ఆఫ్ కామర్స్ కు అధ్యక్ష బాధ్యత చేపట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.వర్తకులకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని అన్నారు.

## టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా తాలూరి రవీందర్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), నవంబర్11:** టిపిటిఎఫ్(తెలంగాణ టీచర్స్ ప్రోగ్రెసివ్ ఫెడరేషన్) జిల్లా కౌన్సిల్ మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించడం జరిగింది.ఈ కౌన్సిల్లో జరిగిన జిల్లా ఎన్నికలలో దంతాలపల్లి మండల నుంచి బొడ్లాడ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు తాలూరి రవీందర్ ని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.....ప్రస్తుత ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ విద్యకు బడ్జెట్లో సముచిత స్థానం కల్పించకపోవడం ప్రభుత్వ పాఠశాలలకు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడం అలాగే ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని అనడం సరైన విషయం కాదని ఉన్నటువంటి పాఠశాలకి పూర్తిస్థాయి మౌలిక సదుపాయం కల్పించి ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వ విద్య మనుగడకు ప్రభుత్వాలు కృషి చేయాలని కోరినారు.జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం వల్ల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల సమస్యల పట్ల మరియు ప్రభుత్వ పాఠశాలల సమస్యల పట్ల ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తానని అన్నారు.

# జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్11:** మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్ రీసర్చ్ సెంటర్, హైదరాబాద్ ద్వారా అర్హత కల్గిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను అందించుటకు గాను ఈ నెల 13 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.**కోర్సుల వివరాలు :** జనరల్ డ్యూటీ అసిస్టెంట్: మెడికల్ టర్మినాలజి, హ్యూమన్ అనాటమీ,ఫిజియాలజీ, పేషంట్ కేర్ సర్వీసెస్,ల్యాబ్ డెమాన్స్టేషన్, ప్రథమ చికిత్స, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ యం.యస్, ఆఫీస్, ఇంగ్లీష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, సాఫ్ట్ స్కిల్స్,ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగునవి నేర్పించబడతాయన్నారు.అర్హత : యస్.యస్.సి పాస్ లేదా ఇంటర్ పాస్/ఫైల్ : వయస్సు:18–29,శిక్షణ కాలం: 3 నెలలుహాస్పిటల్ బిల్డింగ్ ఎగ్జిక్యూటివ్: మెడికల్ టర్మినాలజి ,అబ్రివేషన్స్, ఔట్ పేషంట్ బిల్లింగ్ ప్రాసెస్, ఇన్ పేషంట్ బిల్లింగ్ ప్రాసెస్, క్యాష్, ఇన్స్యూరెన్స్ బిల్లింగ్ ప్రాసెస్, సాఫ్ట్ వేర్ ఆక్సెస్, బేసిక్ కంప్యుటర్ నాలెడ్జ్, యం.యస్.ఆఫీస్, ఇంగ్లీష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, వర్క్ ప్లేస్ రెడినెస్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగునవి నేర్పించబడునన్నారు.అర్హత : ఏదైనా డిగ్రీ.వయసు : 18–29శిక్షణ కాలం: 3 నెలలుపైన తెలిపిన రెండు కోర్సులకు స్త్రీలకు ఉచిత శిక్షణ తో పాటు ఉచిత భోజన వసతి సదుపాయం కల్పించబడును, పురుషులకు ఉచిత శిక్షణ మాత్రమె ఇవ్వబడునన్నారు.కోర్సు పూర్తైన అనంతరం సర్టిఫికేట్ తో పాటు హాస్పిటల్స్ లో ఉద్యోగం కల్పించబడునని తరువాత అదే హాస్పిటల్ లో ప్లేస్ మెంట్ ఇవ్వబడునని లేదా అభ్యర్థి తన ఇష్టం వచ్చిన హాస్పిటల్ లో ప్లేస్ మెంట్ పొందవచ్చునని అన్నారు.అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 13.11.2024 న ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాన్నం 2.00 గం.ల వరకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (నూతన కలెక్టరేట్), కురవి రోడ్, మహబూబాబాద్ లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్ , 2 కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 8019816641, 824 7255859, 6300061059 సంప్రదించి వివరాలు పొందవచ్చు.



## రోహిన్ కుమార్‌నీ పరామర్శించిన ఎమ్మెల్యే





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ),నవంబర్11:** తొర్రూర్ పట్టణానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ రోహిన్ కుమార్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రోహిన్ కుమార్ గౌడ్ ఇంటికెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఎమ్మెల్యే వెంట పట్టణ ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,మహిళ నాయకులు ఉన్నారు.

# గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిని సందర్శించి ఏంఎస్ ఐడిసిఎండి హేమంత్ సహదేవరావు బోర్కడే

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్11:**తెలంగాణ మెడికల్ సర్వీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ సహదేవరావు బోర్కడే,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సవ్ తో కలిసి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిని సందర్శించి రాష్ట్ర కార్యాలయం నుంచి మందుల సరఫరా ఏ విధంగా ఉందో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్రం నుంచి మందుల సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూస్తుందని కావున తమ తమ ఆసుపత్రులలోని స్టాకును పరిశీలించి ఆన్లైన్ ద్వారా స్టాక్ ఇండెంట్ ని సమర్పించినట్లయితే అట్టి మందులను సరఫరా చేయనున్నట్లు, అంతేకాకుండా ఇప్పటివరకు ఈ- ఔషధీ పోర్టల్ లో నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ తగిన సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమామహేశ్వర్ సబ్ డివిజనల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటకృష్ణ, విద్యాసాగర్, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గఫార్, ఆఫీస్ సూపరిండెంట్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), నవంబర్11:** రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.తొర్రూర్ మండలంలో కర్కల గ్రామంలో పీఏసిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు.ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు,వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా,అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు, రైతులకు ధాన్యాం కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్,మండల అధ్యక్షులు,మండల ముఖ్య నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ కరాటేలో అదరగొట్టాడు..

### - కరాటేలో కార్తికేయకు గోల్డ్ మెడల్..

**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 11:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆకుతోట కార్తికేయ అంతర్జాతీయ కరాటే పోటీలో పాల్గొనిఅదరకొట్టాడు. రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆకుతోట సంతోష్ కుమారుడు ఆకుతోట సోమనర్సయ్య మనమడు గోవాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలు ఈ నెల 7 నుంచి 10 వరకు గోవాలోని పెండెం స్టేడియం నందు జరిగిన కరాటే పోటీలలో కట్ ఆఫ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. కజకిస్తాన్ పై జరిగిన హోరాహోరీ పోరులో గెలిచిరామన్నగూడెం గ్రామాన్ని మహబూబాబాద్ జిల్లా ని అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లిన ఆకుతోట కార్తికేయను గ్రామస్తులు పలువురు అభినందించారు.



## సాయి రెడ్డిపల్లి గ్రామంలో మొక్కలు నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలిఅక్షరం /నెక్కొండ,నవంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిదిలో జాతీయ విద్య దినోత్సం సందర్భంగా సాయిరెడ్డిపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో జాతీయ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. యాదగిరి ఆధ్వర్యంలో కొన్ని పండ్ల మొక్కలు పూల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు ఒకటే అన్నారు. మంచి వాతావరణం అందించడానికి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. అట్లాగే స్వాతంత్ర్య సమరయోధులు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రివర్యులు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి వన ప్రేమికుడు సమ్మయ్య ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. వివేక్ కే. వెంకటేశ్వర్లు ఏ. గీత మరియు అంగన్వాడి టీచర్ సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయంలో శివనామ స్మరణతో మార్మోగిన శివ భక్తులు



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 11:** మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసన్న ఆంజనేయ స్వామిశివాలయంలో సోమవారం పలు గ్రామాల నుండి శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనికి అభిషేకాలు కుంకుమార్చనలునిర్వహించినట్లు ఆలయ అర్చకులు దేవేందర్ శర్మ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ శివాలయం ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర.హిందువుల ఆరాధ్య దైవమైన మహా శివుడిని మండల భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. మన దేశంలో పెద్ద పెద్ద నగరాల నుంచి చిన్న చిన్న గ్రామాల వరకూ శివాలయం లేని ప్రదేశం కనిపించదు. శైవ క్షేత్రాల్లో శివ లింగానికి నిత్యం అభిషేకాలు నిర్వహించడం... స్వామికి నైవేద్యం సమర్పించడం సర్వ సాధారణంగా జరిగే విషయం. భక్తులు ఎక్కువగా శివుడికి ఇష్టమైన బిల్వపత్రాలను, పండ్లను, పూలను లేదా రుచికరమైన ఆహారపదార్థాలను సమర్పించడం మీరు చూసే ఉంటారు. కానీ మండల కేంద్రంలో శివాలయంలో ఆలయంలో భక్తులు శివుడికి పూజలు సమర్పించడం జరుగుతుంది శివాలయంలో ప్రతి శనివారం శని పూజలు నాగపూజలు జరుగుతాయని ఆలయ అర్చకులు దేవేందర్ తెలిపారు ఆలయంలో సోమవారం అభిషేకాలు నూతన వాహనములు భక్తులు ఆలయాలంలో భక్తులు కిటకిటలాడారు

## కాకరవాయి నివాసికి సిబిఐ పేరుతో ఫోన్లో బెదిరింపు

- మీ బంధువులు డ్రగ్స్ తో మాకు పట్టుబడ్డారంటూ పలుమార్లు ఫోన్ చేసిన వ్యక్తి
- 50 వేల రూపాయల డిమాండ్ తో బెదిరింపులు



**తోలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 11:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పరిధిలోని కాకరవాయి గ్రామపంచాం పంచాయతీలోని దంతాల బాలరాజు అనే వ్యక్తికి ఈరోజు ఉదయం 11:30 కు గంటలకు ఫోన్ రావటం జరిగింది. ఆ ఫోన్ ఎత్తిన బాలరాజుకి నేను ఫలానా సిబిఐ డిపార్టుకు చెందిన అధికారిని మీకు మీ బంధువులకు సంబంధించిన వ్యక్తి మా దగ్గర ఉన్నారని డ్రగ్స్ కేసులో మాకు పట్టుబడ్డారని వారిని మేము మీకు అప్పజెపుతాము ఏ కేసు రాకుండా మేము చూస్తాము మీరు మాకు డబ్బులు 50 వేల రూపాయలు పంపించండి అంటూ ఫోన్లో బెదిరింపులతో మొదలుపెట్టారు లేదు అంటే మేము ఈ వ్యక్తులను ఢిల్లీకి తీసుకెళ్తామని ఆ తర్వాత మీరు మా చుట్టూ తిరిగిన ఉపయోగ ఉండదు అంటూ బెదిరించటం మొదలుపెట్టారు ఈ గమనించిన బాలరాజు గారు 1930 నెంబర్ కి ఫోన్ చేయగా వారి నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాకపోగా తిరుమలాయపాలెం మండలం పత్రిక విలేకరులకు విషయం తెలపడం జరిగింది పలుమార్లు ఫోన్ చేసి మీరు మాకు ఫలానా నెంబర్ ఫోన్ పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా మాకు డబ్బులు పంపించండి వ్యక్తిని మీ దగ్గర పంపిస్తామంటూ బెదిరించడం జరిగింది వ్యక్తి నెంబరు 923117042451 ఈ నెంబర్ నుండి ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించటం జరుగుతుంది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరు కూడా తెలియకుండా మనకు తెలియకుండా నెంబర్లనుండి వచ్చిన ఫోన్ కాల్స్ కి రెస్పాండ్ అయి ఇలాంటి నెంబర్ల ద్వారా ఫోన్ చేసి వ్యక్తులు బెదిరించడం జరుగుతుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరుగుతుంది వ్యక్తి డబ్బులు పంపించమన్న ఫోన్ పే నెంబర్ 8327780328 అనే నెంబర్ కి ఫోన్పే ద్వారా డబ్బులు పంపించమని లేదంటే మీ బంధువుల ఢిల్లీకి పంపించడం జరుగుతుందని బెదిరించడం జరిగింది కాబట్టి ఇలాంటి ఫేక్ కాల్స్ ద్వారా ప్రజల అప్రమత్తంగా ఉండాలని బాలరాజు గారు తెలియపరిచినారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ బాబురావుచే సేవా అవార్డు అందుకున్న లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడి అశోక్ ..




**తొలి అక్షరం/కేసముద్రం అక్టోబర్ 11:** వరంగల్ లో ఆదివారం బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో లయన్స్ 320 ఎఫ్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి గారి అధ్వర్యం లో జరిగిన గ్లోబల్ యాక్షన్ టీం 1,5 మిలినియం కార్యక్రమంలో బాగంగా జరిగిన కార్యక్రమం లో వివిధ సేవా కార్యక్రమలు నిర్వహించిన క్లబ్బులకి అవార్డ్స్ ని లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ గట్టమనేని బాబురావు గారి చేతుల మీదుగా క్లబ్ లకి అవార్డులు అందజేసారు అందులో బాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం ,చేస్తున్న సేవకు గాను సేవా అవార్డుని అధ్యక్షుడు మామిడి అశోక్ కి అందజేయడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం ద్వార మరెంతో సమాజ సేవ చేయాలని గట్టమనేని బాబు రావు గారు క్లబ్ సభ్యులకి చెప్పారు అని అధ్యక్షుడు మామిడి అశోక్ తెలియజేసారుఈ కార్యక్రమంలో పాస్ట్ ZC లయన్ ఉకంటి యాకూబ్ రెడ్డి ,లయన్ ప్రభు కిరణ్, లయన్ సుధాకర్, లయన్ కె రమేష్ ,రాము గౌడ్, రమేష్ నాయుడు, పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చెర్మెన్ హరీశ్ రెడ్డి



**తొలిఅక్షరం /నెక్కొండ,నవంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిదీలోని సూరిపెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం చైర్మన్ గంట దామోదర్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన టీ పీ సీ సీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కార్యక్రమం లో వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, సొసైటీవైస్ చైర్మన్ బరుగు విజయ,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు పిట్టల లక్ష్మి సల్మాది యశోద,గాదె భద్రయ్య,చార్ల మోహన్ రెడ్డి,వెంకటనారాయణ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, నుల్లం సాగర్,గుగులోత్ ప్రభాకర్, ఓ బీ సీ సెల్ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధికార ప్రతినిధిగా అడ్వకేట్ బొడ్డుపల్లి అజయ్



**తొలిఅక్షరం /నెక్కొండ,నవంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి.అజయ్ ఒక సామాన్య కుటుంబంలో పుట్టి విద్యార్థి దశ నుండి అనేక సామాజిక కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూఎం.కమ్, ఎంబీఏ, బీఈడీ,ఎల్ ఎల్ బి విద్యారతలు సాధించి,మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో నేను సైతం అంటు వరంగల్ ఏవివి డిగ్రీ ,పీజీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న కాలేజీ లో జరిగిన180రోజులపాటు జరిగిన రిలే నిరాహార దీక్షలో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు ఒక గొంతుకై నినదించినాడు.నేడు నర్సంపేట న్యాయస్థానంలో న్యాయవాదిగా కొనసాగుతు,అనేక సామాజిక అంశాలపై చైతన్యం కల్పిస్తున్న బొడ్డుపల్లి అజయ్ ని నర్సంపేట ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధికార ప్రతినిధిగా రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఎన్నుకోవడం జరిగినది.అధికారి ప్రతినిధిగా ఎన్నికైన అజయ్ మాట్లాడుతూ...ఉద్యమకారుల సంక్షేమం,ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం నిరంతరం రాష్ట్ర నాయకత్వం ఇచ్చే ఆదేశాల మేరకు పని చేస్తానని తెలియజేస్తూ..తన ఎంపికై సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావుకి,జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ అడ్వకేట్ కి,డివిజన్ అధ్యక్షులు బొట్ల పవన్ అడ్వకేట్ కి,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డికి,రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు.

## ఎర్రజెండా నీడలోనే "పేదల బ్రతుకులు"

- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్..




**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 11:** పేదల పక్షాన నిలబడి,పోరాటం చేసి,వారి బ్రతుకులు ఎర్రజెండా నీడలోనే నిలిచిన, ఘనత ఎర్రజెండాకే దక్కిందని,సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నెల్లికుదురు మండల ఏడవ మహాసభ సందర్భంగా స్థానిక శివశంకర్ రైస్ మిల్ ఆవరణలో నిర్వహించారు.ఇసంపల్లి సైదులు, పెరుమాండ్ల బాబు గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా మహబూబాబాద్ జిల్లా సిపిఎం కార్యదర్శి సాదుల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న హాజరు కాగా ఈ మహాసభల సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో నియంతృత్వ మతోన్మాద బిజెపి మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశాన్ని పరిపాలిస్తుందని, రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి న్యాయ వ్యవస్థను, ప్రభుత్వ రంగ సంస్థలను తమ గుప్పెట్లో పెట్టుకుని తమకు అనుకూలంగా మార్చుకొని మానవ హక్కులను కాలరాస్తుందని దీనిద్వారా తి వర్గాలపై కక్షపూరిత రాజకీయాలు చేస్తూ రాజ్యమేలుతుందని అదేవిధంగా దేశ సంపాద అయినా ప్రభుత్వ సెక్టార్ లో ఉన్న పరిశ్రమలు విమానాశ్రయంలో రైల్వే ఎల్ఐసి ఇతర ప్రభుత్వ రంగాలను అప్పనంగా ప్రైవేటు పెట్టుబడిదారులకు అమ్ముకొని ఈ దేశాన్ని అస్తవ్యస్తం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ గవర్నమెంట్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని వెంటనే రైతు భరోసా స్కీమ్ వెంటనే అమలు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల పారదర్శకత వహిస్తూ గ్రామ సభల్లో అర్హులైన పేదలకు ఇల్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సర్పంచులకు పెండింగ్ ఉన్న బిల్లులను చెల్లించకుండా ఇప్పుడు వారికి వత్తాసు పలకటం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు.తక్షణమే మాజీ సర్పంచ్ ల కు చెల్లించవలసిన బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో పెరమాండ్ల తిలక్ బాబు, బోడ మంగ్య నాయక్, సత్యనారాయణ, తోట యాకయ్య ,బాణాల యాకయ్య ,నలమాస ఏకాంతం, రామరాజు సమ్మయ్య, కే ఉప్పలయ్య,పుల్లయ్య ,యాకోబు, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి నక్క సైదులు, మచ్చ వెంకన్న, శ్రీనివాస్, హరిత పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో బ్రాంజి మెడల్ సాధించిన(ది మాస్టర్ మైండ్)మాంటిసోరి విద్యార్థి




**తొలిఅక్షరం/నర్సంపేటనవంబర్11:** నర్సంపేట పట్టణంలోని స్థానిక పాఠశాల(ది మాస్టర్ మైండ్) మాంటిసోరి పాఠశాల విద్యార్థి ఈనెల.8,9 మరియు10 వ తేదీ ల లో హైదరాబాదులో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ 80 కేజీల విభాగంలో విద్యార్థి బోయిని అశ్విత్ తృతీయ స్థానంలో నిలిచి బ్రాంజి మెడలను సాధించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థుల ప్రతిభను వెన్ను తట్టి ప్రోత్సహించే మా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయు లకు,ప్రతినిత్యం విద్యార్థుల అభ్యున్నతికి సహకరించే పాఠశాల తల్లిదండ్రులకు ముఖ్యంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు విజేందర్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అదేవిధంగాప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ మరియు శ్రమ పట్టుదలను పెంపొందించుకోవాలని ఇతరులకి ఆదర్శప్రాయంగా ఉండాలని తల్లిదండ్రులకు,మరియు విద్య నేర్పిన గురువులకు గొప్ప పేరును సాధించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు అదేవిధంగా అశ్విత్ తండ్రి మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి మరియు ఉన్నత శిఖరాలు చేర్చే విధంగా విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల బృందం శామ్యూల్ మోరిస్, రమేష్,సుధాకర్,ప్రవీణ్, శ్రీనివాస్,రజిత,మాధవి,జయంతి, మౌనిక, చైతన్య,సుస్మిత, తదితరులు జరిగింది.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**తొలి అక్షరం/పాపన్నపేట నవంబర్ 11:** అనారోగ్యంతో బాధపడుతూ ఏ పని చేయలేక కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారి ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొమ్లా తండాలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు.... ధాక్యాతండా పరిధిలోని పొమ్లా తండాకు చెందిన మునావత్ పోమ్లా(38) కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కూలీ పనులు చేయలేక పోయాడు. కుటుంబాన్ని పోషించడం కోసం చిన్న చిన్న అప్పులు చేసి కుటుంబ పోషణ కోసం దిగులు చెందుతుండేవాడు.ఆదివారం సాయంత్రం ఇంట్లో నుండి బయటకు వెళ్లి తండా శివారులోని రోడ్డు పక్కన ఉన్న ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అర్థరాత్రి దాటిన తరువాత అటుగా వెళ్లిన తండా వాసులు చెట్టుకు ఉరి వేసుకొని ఉన్న అతన్ని గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.పోలీసులకు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నూజివీడు సీడ్స్ మెగా ఫీల్డ్ విజిట్




**తొలి అక్షరం/పాపన్నపేట నవంబర్ 11:** నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామంలో సోమవారం మెగా ఫీల్డ్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంధ్య NP-9359-9 వరి విత్తనం గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ విత్తనంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని కంపెనీ నేషనల్ సేల్స్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి అన్నారు.అగ్గితెగులు, వరిని ఆశించే తెగుళ్లను శక్తివంతంగా ఎదుర్కొంటోందని పేర్కొన్నారు.వ్యవసాయంలో లాభాలు పొందే మెళకువలను రైతులకు వివరించారు.కార్యక్రమంలో 12మెట్ల కిన్నెర కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగిలయ్య తన పాటలు, సంగీతంతో రైతులను అలరించారు.నేషనల్ సేల్స్ ఎనేబుల్మెంట్ మేనేజర్ తూముసామ్రాట్, తెలంగాణ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ ప్రతినిధులు రాజు, భారాస నాయకులు ఏడుకొండలు, తదితరులున్నారు.

## మార్కెట్ యార్డు ,గోడౌన్‌లను పరిశీలించిన కలెక్టర్..





**తొలి అక్షరం/ నెల్లికుదురు, నవంబర్ 11:** నెల్లికుదురు మండల కేంద్రంలోని మిని మార్కెట్ యార్డు గోడౌన్ లను, పీఏసీఎస్ నెల్లికుదురు నిర్వహణలో నిర్వహించే మార్కెట్ ను జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.సోమవారం స్థానిక తహసీల్దార్ కొడిచింతల రాజుతో కలిసి నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు చేశారు.మార్కెటింగ్ నిర్వహణ తీసుకోవలసిన చర్యలపై ఎప్పటికపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,తూకం విషయంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.మార్కెట్ ఇన్చార్జి లు రవాణా,ధాన్యం తరలింపు పై ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాలన్నారు.మార్కెట్ ఇన్చార్జిలు అలసత్వం, ప్రదర్శించిన వారి పట్ల చర్యలు తీసుకోవడం జరుగుతున్నారు.

# వీర కాశీ పట్టణంలో కార్తీక మాస శోభ

● కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు ● ద్వాదశ జ్యోతిర్లింగ పుణ్యక్షేత్రం పిండిప్రోలు కాశీపట్నం ● మడకంటి వీరభద్రం స్వామి సుగుణమ్మ మాత మడి కంటి శంకర్ స్వామి నాగమణి మాత వారి చేతుల మీనగా విశేష పూజలు నిర్వహించబడుతుంది



**తొలి అక్షరం,తిరుమలాయపాలెం నవంబర్ 11:** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం సమీపంలోని వీర కాశీపట్నం ద్వాదశ జ్యోతిర్లింగాల పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్వామివారికి నవంబర్ రెండవ తేదీ నుండి . నుండి స్వామివారికి ఉదయం స్వామివారికి అభిషేకాలు సాయంకాలం ఐదున్నరకి ఆకాశ దీపోత్సవం ప్రతిరోజు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుంది ప్రతిరోజు ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించడం నవంబర్ 15వ తేదీ వరకు కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు సాయంత్రము ఆకాశ దీపం దర్శనం నిర్వహించడం జరుగుతుంది ది 25 11 2024న దేవాలయమునకు 12వ సంవత్సరంలో పూర్తయిన సందర్భంగా 12వ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుంది. విశేష అభిషేకాలు నిర్వహించడం ది26/11/2024 తేదీన మంగళవారం ఏకాదశి రోజున వార్షికోత్సవం సందర్భంగా వారికి కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఉదయం ఏడు గంటలకు రుద్ర హెూమం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం కావున పర్సనల్ పరిసర ప్రాంతాలలోని భక్త మహాశయులకు తెలియజేయునైనది ఈ కార్యక్రమాన్ని దేవాలయ నిర్మాణ కర్త మడి కంటే వీరభద్రం స్వామి సుగుణమ్మ గురు స్వామి గురు మాత దంపతులచే నిర్వహించడం జరుగుతుంది ఈ విశేష కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ఈ కింది నెంబర్లకు 9603 298532...99 494 24,,258 సంప్రదించి వారి పేరు మీద అర్చనలు అభిషేకాలు చేయించుకొనుటకు సకాలంలో మీరు ఇక్కడ దేవాలయంలో బుక్ చేయించుకోగలరని మనవి

# ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికే అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/పెద్ద వంగర, అక్టోబర్ 11:** మండలంలోని , చిన్న వంగర గ్రామం ఎల్బీ తండా పరిసరాల్లోని వాసవి కాటన్ ఇండస్ట్రీస్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు హనుమాండ్ల యశశ్విని రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని,తేమ శాతం ద్వారా పత్తి గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందని,రైతులు తేమశాతం తక్కువ ఉండేలా చూసుకొని మద్దతు ధరను పొందాలని తెలిపారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,కేంద్రం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పైన వివక్ష చూపుతోందని అన్నారు,అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గింది అని, పండించిన ప్రతిపంటను ప్రభుత్వం కొంటుందని, రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని తెలిపారు,ఇప్పటికే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మకంగా 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతీగా నిలిచిందన్నారు, రైతులకు మరింత సౌకర్యాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వాట్సప్ మొబైల్ యాప్ రూపొందించీ తద్వారా అన్ని వివరాలు ఇంట్లో ఉండి తెలుసుకునేలా వెసులుబాటు కల్పించిందన్నారు,రైతులను అన్ని విధాలుగా ప్రజా ప్రభుత్వం ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలొ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, ఏఎంసీ బాధ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు